ప్రజాశక్తి
బుధవారం 28 జూన్ 2023   8 పేజీలు
ఎన్‌టిఆర్   కృష్ణా





గ్రంథాలయ సంస్థలో అక్రమాలు

- రిటైరైన ఉద్యోగికి రీ పోస్టింగ్
- రికవరీ కాని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ. 54 లక్షలు
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఎనిమిది నెలలు అదనపు వేతనం
- సెలవుపై వెళ్లిన అధికారులు
- ముందుకు సాగని విచారణ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

గ్రంథాలయ సంస్థలోనూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. రిటైరైన వ్యక్తికి నిబంధనలకు విరుద్ధంగా రీ పోస్టింగ్ ఇచ్చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ రికవరీ చేయకుండానే రీ పోస్టింగ్ ఇచ్చేశారు. రిటైరైన మరో ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగికి ఎనిమిది నెలలు అదనంగా వేతనాలు చెల్లించారు. తాజాగా ఈ అక్రమాలు వెలుగు చూడటంతో రీ పోస్టింగ్‌లో పాత్రదారులుగా ఉన్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, సీనియర్ అసిస్టెంట్ (యుడిసి) సుదీర్ఘకాలం సెలవుపై వెళ్లారనే చర్చ సాగుతోంది. ఈ అక్రమాలపై విచారణ ముందుకు సాగడం లేదు. గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దృష్టికి ఈ వ్యవహారం వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేసిన ఐ.మధుబాబు తన 60వ ఏట 2022 జూలైలో ఉద్యోగ విరమణ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ.54 లక్షలు తీసుకున్నారు. నెలకు రూ.35 వేల చొప్పున నాలుగు నెలలపాటు రూ.1.40 లక్షలు పింఛన్ తీసుకున్నారు. 2022 డిసెంబర్ 29వ తేదీన ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అప్పటికి విధుల్లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే వయో పరిమితి పెంపు ఉత్తర్వులు వర్తిస్తాయి. కానీ రిటైరైన ఆ ఉద్యోగికి నిబంధనలకు విరుద్ధంగా రీ పోస్టింగ్ ఇచ్చేశారు. రిటైరైన వ్యక్తికి రీ పోస్టింగ్ ఇవ్వాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. ప్రభుత్వ ఉత్తర్వుల అనంతరం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, అప్పటి వరకు చెల్లించిన పింఛన్ రికవరీ చేసిన తర్వాత మాత్రమే రీ పోస్టింగ్ ఇవ్వాలి. కానీ ప్రభుత్వ అనుమతులుగానీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పింఛన్ రికవరీ చేయడంగానీ లేకుండానే సదురు ఉద్యోగికి గ్రంథాలయ సంస్థలో రీ పోస్టింగ్ ఇచ్చేశారు. విజయవాడ గ్రంథాలయంలో పనిచేస్తూ రిటైరైన మరో మహిళా ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి రిటైరైన తర్వాత కూడా ఎనిమిది నెలలపాటు అదనపు వేతనం చెల్లించారు. గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అప్పటి సెక్రటరీ, యుడిడిలు అవినీతికి పాల్పడి రీ పోస్టింగ్ ఇవ్వడంతోపాటు రిటైరైన (మిగతా 6లో)

చిన్న పరిశ్రమలకు షాక్





కృష్ణాజిల్లా గుడివాడలో లారీ బాడీ బిల్డింగ్ పరిశ్రమ



- లక్షల్లో బిల్లులు
- వేలల్లో ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు
- కార్మికుల ఉపాధికి గండి
- తగ్గిపోతున్న ఆదాయాలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

విద్యుత్ బిల్లులు చూసి చిన్న పరిశ్రమల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. వినియోగానికి సంబంధించి నెలనెలా లక్షల్లో బిల్లులు వస్తున్నాయి. దీనికి అదనంగా వేలాది రూపాయలు ట్రూ అప్, ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ భారాలు తగ్గించుకునేందుకు చిన్న పరిశ్రమల యజమానులు ఆర్డర్ వచ్చిన వర్కుల్లో కంటిన్యూటీని నిలిపి వేస్తున్నారు. బల్క్ వర్కు ఉన్నప్పుడు మాత్రమే పరిశ్రమలను రన్ చేస్తున్నారు. ఇది పీస్ వర్కు, కాంట్రాక్టు కార్మికుల ఆదాయాలను దెబ్బతీస్తోంది.

గుడివాడ కేంద్రంగా వ్యవసాయ ఉప కరణాల తయారీ, ఆక్వాకు అవసరమైన మేత, ఐస్ తయారీ పరిశ్రమలు పెద్ద సంఖ్యలో కేంద్రీకృతమై ఉన్నాయి. సర్వీసు నంబర్ 6111298020068లోని పరిశ్రమకు గతంలో (మిగతా 6లో)

అసలుకంటే కొసరు ఎక్కువ

టి.లక్ష్మణరావు, గౌరవాధ్యక్షులు, కృష్ణాజిల్లా ఇండస్ట్రీయల్ అండ్ ఆటో మొబైల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)

గతంతో పోలిస్తే పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. బిల్లుల్లో అసలు కంటే కొసరు ఎక్కువగా ఉంటోంది. చిన్న పరిశ్రమలు మనుగడ సాగించాలంటే విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలి. విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయనే కారణంతో గుడివాడ ఆటోనగర్‌లో ఆదివారాల్లో లారీ బాడీ బిల్డింగ్, రిపేరు వర్కులు పూర్తిగా నిలిపివేశారు. వర్కు పూర్తి స్థాయిలో ఉన్నప్పుడే యంత్రాలను ఆన్ చేస్తున్నారు. దీంతో పరిశ్రమలకు తగిన ఆర్డర్‌లు వచ్చే వరకు కార్మికులు వేచి చూడాల్సి వస్తోంది. పీస్ రేట్, కాంట్రాక్టు కార్మికుల ఆదాయాలు తగ్గిపోయాయి.

మిర్చి...సెంచరీ

- చుక్కల్లో టమాటా, బీన్స్, చిక్కుడు ధరలు
- సగానికి సగం పడిపోయిన వ్యాపారం
- సామాన్య, దిగువ మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన





కృష్ణలంక రైతు బజారు

ప్రజాశక్తి - విజయవాడ : అకాల వర్షాలు, ఎండలు, తగ్గిన దిగుబడి, పెరిగిన రవాణా ఖర్చులు, ధరలపై ప్రభుత్వం నియంత్రణ కొరవడడం తదితర కారణాలతో కూరగాయల ధరలు కొండెక్కాయి. ముఖ్యంగా పచ్చిమిర్చి ధర 'సెంచరీ' కొట్టగా, టమాటా ధర 'సెంచరీ'కి చేరువలో ఉంది. విజయవాడ నగరవ్యాప్తంగా రైతు బజార్లలోనే మంగళవారం పచ్చిమిర్చి ధర కిలో రూ.100 ఉండగా, టమాటా ధర కిలో రూ.60 పలుకుతోంది. సాధారణ రోజుల్లో పచ్చిమిర్చి, టమాటా ధరలు రూ.30 నుంచి రూ.40 వరకు ఉండేవి. అయితే ప్రస్తుతం పచ్చిమిర్చి, టమాటా ధరలు వీధుల్లో తోపుడుబండ్లపై రిటైల్‌గా కూరగాయలు అమ్మే వారి వద్ద వీటి ధరలు రెట్టింపు పలుకుతున్నాయని కృష్ణలంక రైతు బజార్‌లోని విక్రయదారులు తెలుపుతున్నారు. కిలో టమాటా బయట రూ.100లకు పైగానే ఉందని, అలాగే పచ్చిమిర్చి రూ.120కు పైగా ఉందని పలువురు వ్యాపారులు వివరిస్తున్నారు. కృష్ణలంక రైతు బజార్‌లో మంగళవారం కిలో చొప్పున ఉన్న కూరగాయల ధరల సూచిక ప్రకారం...బీన్స్ రూ.96, నాటు చిక్కుడు రూ.80, సిమ్లా మిర్చి రూ.60, క్యారెట్ రూ.46, దుంపలు రూ.24, దొండ 24, బెండ రూ.30, బీర రూ.40, వంగ రూ.28, దోసకాయలు రూ.10, నిమ్మకాయలు డజను చిన్న సైజ్ రూ.20, అల్లం రూ.230 ధరలు పలుకుతున్నాయి. ఇదే రీతిలో చిన్నుల్లిపాయలు కూడా ధరలు మండుతున్నాయి. మదనపల్లి ప్రాంతం నుంచి టమాటా, ఆగ్రా నుంచి దుంప, బెంగళూరు ప్రాంతం నుండి క్యారెట్ విజయవాడకు దిగుమతి అవుతుంటాయి. విజయవాడ సమీపంలోని గుంటూరు జిల్లా కుంచనపల్లి, కృష్ణాజిల్లా కంకిపాడు, ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం, కొండపల్లి అడ్డరోడ్డుతోపాటు చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి విజయవాడకు ప్రధానంగా కూరగాయలు దిగుమతి అవుతుంటాయి. అకాల వర్షాలతోపాటు తీవ్రమైన ఎండలకు కూరగాయల దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని ఆయా ప్రాంతాల రైతులతోపాటు వ్యాపారులు వివరిస్తున్నారు. అంతేగాక ప్రధానంగా ప్రభుత్వం ధరలపై నియంత్రణ లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపించడం కారణంగా కూరగాయల ధరలను విపరీతంగా పెంచేసి హోల్‌సేల్ వ్యాపారులు భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ధరల పెరుగుదలతో నగరంలోని రైతు బజార్‌లకు, అలాగే కాళేశ్వరరావు మార్కెట్‌కు వచ్చే వినియోగదారులు సగానికి సగం తగ్గిపోయినట్లు వ్యాపారులు వివరిస్తున్నారు. కొనుగోళ్లు తగ్గిపోవడంతో వ్యాపారాలు (మిగతా 6లో)



మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, చిత్రంలో డిల్లీరావు

మరింత మెరుగ్గా తెలుగు భాష అమలు

పి.విజయబాబు

ప్రజాశక్తి - విజయవాడ : సాంకేతిక ఇబ్బందులను తొలగించి మరింత మెరుగుగా, వేగవంతంగా అధికార భాషగా తెలుగును ఉత్తర ప్రత్యుత్తరాలలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర తెలుగు అధికార భాష అధ్యక్షులు పి.విజయబాబు తెలిపారు. పాలనా వ్యవస్థలో ప్రభుత్వ కార్యాలయాలలో అధికార తెలుగు భాష వినియోగంపై పరిశీలనకు మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లాకు వచ్చిన ఆయన నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రాతికేయులతో మాట్లాడారు. పాలనా భాషలోనే పరిపాలన జరగాలని ఆసక్తి ఏకాభిప్రాయం అధికారులలో కలిగినట్లు గుర్తించామన్నారు. మాతృభాష తెలుగు భాషలోనే పరిపాలనలో ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వహించే ప్రక్రియలో కంప్యూటీకరణతో కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. సాంకేతికంగా, భాష పరంగాను నమోనా పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న నిష్ణాతులైన సాహితీవేత్తలను ప్రాంతాలవారీగా ఎంపిక చేసి సముచితరీతిలో సత్కరించేలా కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. తిరుపతిలో భాషా బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగు భాష పట్ల మక్కువ, సాహిత్యం పట్ల ఆసక్తి ఉన్న జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన కూడళ్లలో (మిగతా 6లో)

అంబేద్కర్ స్మృతివనం పనులు వేగవంతం : శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: అత్యంత వేగంగా అంబేద్కర్ స్మృతి వనం పనులు జరుగుతున్నట్లు రాష్ట్ర మునిసిపల్ శాఖ స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి అన్నారు. అంబేద్కర్ స్మృతి వనంలో నిర్మాణంలో ఉన్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ముఖం, తల, రాజ్యాంగ పుస్తకం, ఇతర భాగాలాను స్పెషల్ సీ.యస్. వై.శ్రీలక్ష్మి మంగళవారం పరిశీలించారు. వర్క్ షాప్ నుండి అంబేద్కర్ స్మృతి వనం సైట్‌కి వచ్చిన ఆర్మేచర్, ఫ్రేమ్‌వర్క్ తరువాత ఇన్‌స్టాల్ చేయబడే భాగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ సిఎస్ మాట్లాడుతూ... అంబేద్కర్ స్మృతి వనం కి సంబంధించిన పనులు నిర్ణీత గడువులోగా


పనులను పరిశీలిస్తున్న స్పెషల్ సిఎస్

పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తరుచుగా స్మృతి వనం స్థలాన్ని పరిశీలిస్తు ఎప్పటికప్పుడు తగు సూచనలతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విగ్రహం, ఉద్యానవనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పనుల నాణ్యతా ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు.గ్రానైట్ ఫుట్పాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్ నిర్మాణం తుది దశకు చేరుకుంటున్నాయన్నారు. పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బక్రీద్‌కు ఐజిఎంసి స్టేడియంలో ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఈదుల్ అజ్హ(బక్రీద్) పండుగ నమాజ్ ఈనెల 29వ తేదీన నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఈద్గా కమిటీ జనరల్ సెక్రటరీ షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఉదయం స్టేడియంలో నమాజ్‌కు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈద్ సందేశం ఉదయం 7గంటలకు తెలుగు ,ఉర్దూ భాషలలో ఉంటుందన్నారు. జమాత్ ఉదయం 7.30 గంటలకు ఉంటందన్నారు. నగరంలోని ముస్లిం సోదరులు అత్యధికంగాపాల్గొని ఇహ పర లోకాల సాఫల్యం పొందాలని సూచించారు.ఈద్ రోజు నమాజ్ బహిరంగంగా చేయడం మహా ప్రవక్త మహమ్మద్ సంప్రదాయమన్నారు. నమాజ్‌కొరకు కార్పొట్ వజూ కొరకు శుభ్రమైన మంచినీరు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఒకవేళ ముందు రోజు వర్షం పడిన సమయంలో నమాజ్ పరిసర మసీదులలో ఆచరించాలని కోరారు. ప్రపంచ మానవాళి సుఖశాంతుల కొరకు దేశంకోసం రాష్ట్రంకోసం ప్రార్ధన చేయనున్నట్లు తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోశాధికారి అన్వర్ పాషా, ఉప కోశాధికారి ఎం.డి. ఇర్ఫాన్,. సభ్యులు ముఖ్తార్ అలి, మొహిద్దీన్ పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 51వ డివిజన్‌లో కుమ్మరి వీదిలోని నాల్గవ రోడ్‌లో సీసీ రోడ్ అభివృద్ధి పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ రాజేస్ మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్ మీద వర్షపు నీరు నిలిచిపోవటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఈ ఇబ్బందులు గమనించిన స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 10 లక్షలతో సిసి రోడ్లలో వేయించడం జరిగింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సహాయ సహకారాలతో అధికారులను పర్యవేక్షిస్తూ ఈ సీసీ రోడ్లు వేయించడం వల్ల రాబోయే 25 సంవత్సరాలు వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు ఉండేలా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక రోడ్లను పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు విఎంసి అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సత్యనారాయణపురంలో 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్



చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 27 వ వార్డు, సత్యనారాయణపురం నందు డ్రైనేజ్ నిర్మాణం సరిగ్గా లేక ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ మోరె సరస్వతి కౌన్సిల్ దష్టికి మరియు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దష్టికి తీసుకురాగా గడప గడప కు మన ప్రభుత్వం పరిశీలించి కేటాయించిన ప్రత్యేక నిధులు, మున్సిపల్ సాధారణ నిధులతో శంకుస్థాపన చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు ఆకుల బాజీ, నాయకులు మోరె కిషోర్(బాబి), కాశీ కిషోర్, మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, డీ ఈ శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి : ఎంఇఒ



ప్రజాశక్తి-తిరువూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని మండల విద్యాశా ఖ రెండవ అధికారి ఈలప్రోలు కేశవరా వు అన్నారు. ఎ.కొండూరు మండలం, పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యా యుల సమావేశం ప్రధానోపాధ్యాయు లు రవికుమార్ అధ్యక్షతన మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక , నాడు నేడు , హైస్కూల్ ప్లస్ , 9వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబ స్ ప్రవేశపెట్టడం, మూడు నుండి పదవ తరగతి వరకు సబ్జెక్టు టీచర్లచే బోధించటం, డిజిటల్ లెర్నింగ్ ను పాఠశాలలో ప్రవేశపెట్టడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్రమశిక్షణ,నాణ్యమైన విద్య అందించ డంలో తగిన శ్రద్ధ వహిస్తామని తల్లిదం డ్రులుగా తమ సహకారాన్ని అందిం చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశా లకు అనుగు ణంగా నాణ్యమైన విద్యను అందించ డానికి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సహకారంతో తనవంతు కషి చేస్తానని వెల్లడించారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 80 శాతం ఉత్తీర్ణతను సాధిం చి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందని , పాఠశాల టాపర్ కొప్పుల అఖిలశ్రీ 551 మార్కు లు సాధించి మండల స్థాయిలో తతీ య స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షు రాలు కె.శ్రీకాంత మాట్లాడుతూ తల్లి దండ్రులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని పాఠశాలను అభివద్ధిపథంలో నడిపేందుకు సహాయ సహకారాలు అందించ డానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి.రామయ్య, డి.వెంకటేశ్వర్లు, బి. సూర్య, బి.శ్రీరాములు, పిఏ సుధాకర్, జి ఇందిరా ప్రియదర్శిని, బి.కష్ణకుమారి, ఖలీల్ భాష పాల్గొన్నారు.

మూడోస్థానంలో ఎఐఎ లైఫ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ 2022 -23 ఆర్థిక సంవత్సరంలో రూ. 7,093 కోట్ల న్యూ బిజినెస్ ఆదాయాన్ని ఆర్జించినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 2021 -22 ఆర్థిక సంవత్సరంలో రు. 4,455 కోట్ల కంటే 59 శాతం పెరిగిందన్నారు. దీనితోఓ ప్రయివేటు జీవిత భీమా సంస్థలలోకంపెనీని మూడవ స్థానంలో ఉంచినట్లు తెలిపారు. ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్రీమియం ఆదాయం గత సంవత్సరం రు. 14,445 కోట్లతో పోలిస్తే ఈఏడాది 42 శాతం పెరిగిందన్నారు. రానున్న కాలంలో సంస్థ మరిన్ని నూతన పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికీ అనువైన విధంగా ఉండే విధంగా చేస్తున్నామని తెలిపారు.

అంబటి మృతికి సంతాపం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జర్నలిస్ట్ ఉద్యమ నేత అంబటి ఆంజనేయులు మతి జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏఐడబ్ల్యూజేఏ) కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఏఐడబ్ల్యూజేఏ నగర అధ్యక్షులు కె. కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దుర్గాసి రవి, నాయకులు స్వామి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల సమస్యలపై ఆంజనేయులు అలుపెరగని పోరాట యోధుడుగా నిలిచారని అన్నారు.. అందరినీ ఆప్యాయంగా పలుకరించే ఆంజనేయులు మతి పాత్రికేయ రంగానికి, జర్నలిస్ట్ ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

అండర-16 క్రికెట్‌లో విపి సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

మొగల్‌రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు కృష్ణాజిల్లా అండర్ -16 క్రికెట్‌జట్టులో స్థానం సంపాదించారనిస్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతా రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా జట్టు తరపున వీరు ఆడనున్నారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు ఎంపికైన సందర్భంగా పలవురు అభినందించారు. అలాగే క్రికెట్ కోచ్ డి.భీమారావును కూడా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు.





డాక్టర్ కృష్ణచంద్‌కు అవార్డు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరానికి చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ కృష్ణ చంద్ కాగితకు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అవార్డు 2023 లభించింది. టాప్ నాచ్ ఫౌండేషన్ సంస్థ ప్రతి ఏటా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన ప్రముఖులకు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఇన్‌స్పిరేషన్ అవార్డుల పేరుతో సత్కరిస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 23న న్యూడిల్లీలో జరిగిన కార్యక్రమంలో నగరంలోని సెంటినీ హాస్పటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ కాగిత కృష్ణచంద్‌కు అవార్డును ఇచ్చి సత్కరించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ కాన్, యూనియన్ మినిస్టర్ మహేంద్రనాథ్, మాజీ పార్లమెంట్‌సభ్యులు మేరీకొమ్‌లు అవార్డును అందచేసి సత్కరించారు.

ఎంఎల్‌సిని కలిసిన పాషా

ప్రజాశక్తి-నందిగామ: ఇటీవల ఉమ్మడి కృష్ణాజిల్లా టివి ఎలక్ట్రానిక్ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన ఎం.ఏ.పాషా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పాషాను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' : నెట్టెం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగన్ పాలనలో కంటే మెరుగైన సంక్షేమ పథకాలను అందరికీ అందిస్తామని నెట్టెం రఘురాం, శ్రీరాం రాజగోపాల్ అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి మండలంలోని బండిపాలెం గ్రామంలో విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్ళి, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి వివరించి, అదేవిధంగా టిడిపి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించమని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం కుటుంబంలోని ఒక విద్యార్థికి మాత్రమే జగన్ ఇస్తున్నాడని, అది కూడా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని అమ్మఒడి, ఫించన్లు నిలుపుచేస్తున్నారన్నారు. అందువల్లనే చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి అమ్మకు వందనం పథకం కింద డబ్బులు ఇస్తామని చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైఎస్సార్సీపీకి భయం పట్టుకుందన్నారు. కల్తీ మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో జగన్ సర్కార్ చలగాటం ఆడుతోందన్నారు. ఏదైనా మంచి పథకం ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన వారు కొనసాగించాలి కానీ వ్యక్తులపై కక్షతో రద్దు చేయడం



సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ నెమలి ఎలిశమ్మ రత్నాకర్, ఉప సర్పంచ్ కాసరగడ్డ వెంకటేశ్వరరావు, ఇన్నమూరి రమేష్, అడుసు మల్లి ప్రభాకర్, పెంట్యాల పూర్ణయ్య, కాసరగడ్డ జనార్ధన్, బొల్లినీడి అప్పారావు, కాసరగడ్డ రవి, నెమలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

10,11 తేదీల్లో అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి-చల్లపల్లి : కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా నాయకులు విజయలక్ష్మి అంగనవాడి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చల్లపల్లి సెక్టార్ చల్లపల్లిలోని ఐదో నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యే అని, సమస్యలపరిష్కారం కోసం జులై 10, 11 తేదీలలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే 36 గంటల ధర్నాలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటుఅన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో అంగన్వాడీ కార్యకర్తలను బానిసలుగా వాడుకుంటున్న ప్రభుత్వాలు సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. కార్యకర్తలకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్న ప్రభుత్వ స్పందించడం లేదని విచారణ వ్యక్తం చేశారు అంగనవాడి కేంద్రాలలో రాజకీయ పెత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నేరుగా గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుభవం తగ్గించేందుకు యాప్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జి గంగాభవాని, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు



ఏలూరు కాల్వపై త్వరలో వంతెన నిర్మాణం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ పరిధిలో జగనన్న లేఅవుట్లోకి వెళ్లేందుకు మూడు వేల కుటుంబాలకు సమస్య అయిన ప్రధాన రహదారి ఏర్పాటులో భాగంగా ఏలూరు కాలవపై వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఒక ప్రకటనలో ప్రకటించారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని 80 ఎకరాల ప్రైవేటు భూమిని ఎకరాకు రూ.70 లక్షలు చొప్పున కోట్లాది రూపాయల నిధులతో కొనుగోలు చేసి కేసరపల్లి గ్రామంలోని నిరుపేదలకు, కేసరపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న పలు గ్రామాల పేదలకు నివాస స్థలాలుగా పంపిణీ చేశామన్నారు. అయితే నివాస స్థలాల లేఅవుట్ చేరుకొనుటకు ప్రధాన గ్రామంతో అనుసంధానించుటకుగాను సదరు గ్రామంలోని ఏలూరు కాలువపై వంతెనను నిర్మించుటకు, లబ్ధిదారుల జియో ట్యాగింగ్ సత్వరమే పూర్తిచేయుటకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా మూడు కోట్ల రూపాయల నిదులు మంజూరు చేశారన్నారు. త్వరలో ఏలూరు కాలవపై వంతెన ఏర్పాటుకు కార్యక్రమ రూపకల్పన పనులు చేపడతామని వంశీ వివరించారు.



క్రికెట్ కిట్టు అందిస్తున్న దృశ్యం

క్రికెట్ కిట్టు అందజేత

ప్రజాశక్తి- ఉయ్యూరు : వడ్డే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా వడ్డే సాయిశోభన్ చేస్తున్న సేవలు అభినంద నీయమని ఉయ్యూరు మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్ర రావు అన్నారు. బసవరాజం ట్రస్టు ద్వారా వడ్డే సాయి శోభన్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ నగర్లో యువకులకు క్రికెట్ కిట్టు మంగళవారం పలువురు టీడీపీ నాయకుల ద్వారా అందజేశారు. ఈసందర్భంగా సాయిశోభన్ మాట్లాడుతూ యువకులు ఫోన్లకు పరిమితం కా కుండా క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పే రుప్రఖ్యాతులు గడించా లన్నారు. పార్టీ నాయకులు గుర్నాధరావు, నజీర్, చిరంజీవి, సు బ్బారావు, బూరెల నరేశ్, చలపాటి శ్రీను, మీసాల అప్పలనాయుడు, ఎగినపాడు నరేశ్ తదితరులు పాల్గొని సాయిశోభన్ సేవాకార్యక్రమాలను అభినందించారు.

2న శాకాంబరి అలంకార మహోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద జులై 2వ తేదీన శాకాంబరి అలంకార మహోత్సవం జరగనున్నట్లు కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు తెలిపారు. అమ్మవారికి వివిధ కూరగాయలు, పండ్లతో అలంకారము తో దర్శనం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

సమగ్ర శిక్ష ఇన్చార్జి ఎపిసిగా శ్రీనివాసరావు



ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా సమగ్ర శిక్ష ఇంఛార్జి ఎపిసిగా బిసి సొసైటీ ఈ డి శ్రీనివాసరావు ను నియమిస్తూ జిల్లా కలక్టర్ పి.రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటి వరకు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గా పనిచేసిన డాక్టర్ అమర్లపూడి శేఖర్ ను క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు. బదిలీ అయిన శేఖర్ ను కార్యాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఐడీసీఈ డిఐసి జనరల్ మేనేజర్ వెంకట్రావు, స్టేట్ ఎంఐఎస్ ఐమేశ్వర రావు , జేఏవో శ్రీనివాస్, ఈ ఈ సోమేశ్వర రావు , కార్యాల యపు సెక్టార్ల ఆఫీసర్స్ సుభాను, రామకష్ణ, రాంబాబు, ప్రసాదు, నగేష్, గోపాలరావు, సీతా మహాలక్ష్మి, శ్యాంసుందర్ కార్యాలయ సిబ్బంది తోట వరప్రసాద్, నాగేశ్వరరావు, అరవింద్, నాగమల్లేశ్వరరావు, శ్రీలత ,వెంకటరమణ, మరియు కంప్యూటర్ ఆపరేటర్లు సైట్ ఇంజనీర్లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల 'విద్యా విషయక యాత్ర'



ప్రజాశక్తి - మొవ్వ : వ్యవస్థాపక మనస్తత్వ అభివద్ధి(ఈఎండిపి) కార్యక్రమంలో భాగంగా కష్ణా జిల్లాలోని మొవ్వ మండలం పెదముత్తేవి శ్రీ లక్ష్మీపతి స్వామి సంస్కృత ఉన్నత విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు మూడు రోజులు పాటు" విద్యా విషయక యాత్ర"లో పాల్గొన్నారు. వీరిని మంగళవారం ఆ పాఠ శాల కరస్పాండెంట్ ఎంవిఎల్ఎన్. సీతారాం గురూజీ, ఆయన కుమారులు పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ పూర్వపు చైర్మన్ ముత్తేవి గౌర కృష్ణ అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఈ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణహిత ̃పెన్నులు అంశం రెండవ స్థానం సాధించడంతో వీరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలతోఎడ్యుకేషనల్ టూర్(విద్యా విషయక పర్యటన) కింద తరలి వెళ్లి బెంగళూరులోని నాలుగు సైన్సు పరిశోధన సంస్థలను వీక్షించారు. ఈ ఈ విద్యార్థుల బందంఐ.కె.పి .ఈడెన్, సిపిడిఎం-ఐ .ఐ .ఎస్ సి, సిక్యాంప్, జి .టి .టీ.సి. పరిశోధన కేంద్రాలు పరిశీలించి శాస్త్రవేత్తల ద్వారా సంబంధిత విషయాలను తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని ఆ విద్యా విహార్ ప్రధానోపాధ్యాయురాలు కొల్లా మాధవి విలేకరులకు వివరించారు. ఆ విద్యార్థులైన వడ్లాది మల్లేశ్వరి, మాచవరపు మేరీ జ్యోత్స్న, కందుల రామసీత, పూలపల్లి రసమాధురి, ఆత్మకూరు శ్యామసుందర్ లను, గైడ్ టీచర్ కొల్లూరి రాణి లను ఉపాధ్యాయ, విద్యార్థుల కుటుంబాలు అభినందించాయి.

టైల్స్ అందజేత

ప్రజాశక్తి-పెడన : పెడన మండల పరిధిలోని నందిగామ దళితవాడలోని నూతన చర్చికి ఫ్లోర్ టైల్స్‌ను పెడననియోజకవర్గం జనసేన నాయకులు యడ్లపల్లి రామ్‌సుధీర్ అందించారు. గతంలో గ్రామంలో పర్యటించగా చర్చికి టైల్స్‌కు సాయం చేయాలని స్థానికులు అడుగగా హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మంగళవారం టైల్స్ పంపగా వాటిని జనసేన నాయకులు చర్చి పెద్దలు, సభ్యులు, గ్రామస్థులకు అందించారు. జనసేన నాయకులు పోలగానీ లక్ష్మీ నారాయణ, క్రోవి సుందర రాజు , సింగంశెట్టి అశోక్ కుమార్, యర్రంశెట్టి రామాం జనేయులు పాల్గొన్నారు.

3న అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : జూలై 3న రూరల్ మండలంలోని బిళ్ళపాడు గ్రామంలో శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో భారీ అన్న సమారధన నిర్వహిస్తున్నట్లు సాయి సేవ సంస్థ సభ్యులు శేఖర్‌బాబు సోదరులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిసేవ సంస్థ అధ్వర్యంలో జూలై 3న గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా విగ్రహాంకు విషేషపూజలు నిర్వహించి క్షీరాభిషేకం చేయడం జరుగుతందన్నారు. అన్నతరం అన్న దానం నిర్వహిస్తునట్లు తెలిపారు.

యాచకులకు అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : వృద్ధులకు, అనాధలకు, వికలాంగులకు ఒక్క పూటైనా వారి ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ కోట వారి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళ వారం అన్నదాన వితరణ చేస్తున్నట్లు కోట వారి చేయూత ఫౌండేషన్ మరియు ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపులపాడు గ్రామం హనుమాన్ జంక్షన్‌లో 34వ వారం సాయి గణేష్ ఎంటర్ప్రైజెస్ అధినేత తవ్వ నరసింహస్వామి సౌజన్యంతో జంక్షన్ నాలుగు రోడ్లు వెంబడి నిరాశ్రయులకు, యాచకులకు, అనాధలకు, వద్ధులు, వికలాంగులకు అన్న ప్రసాదం ప్యాకెట్లు అందించారు. ప్రచార సమితి మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు, సహాయ కార్యదర్శి వంపుగాని రాజా రమేష్ పాల్గొన్నారు.

రేపు ఆరోగ్య అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక హెచ్ సి ఎల్ కంపెనీ ఎదుట ఉన్న ఏబీ కన్వెన్షన్ సెంటర్లో ఈ నెల 29వ తేదిన ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రముఖ గిరిజన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రవివర్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనారోగ్య కారక మూలాలను అణచివేయకుండా, నయం చేయడం కన్నా వ్యాధి రాకుండా వైద్యం చేయడమే మేలైనదని ప్రాచీన వైద్య విధానం నిరూపిస్తుందని పేర్కొన్నారు. వ్యక్తి ఆరోగ్యమే సమాజ ఆరోగ్యంగా భావించి శతజీవన యాత్రలో ప్రజలను జాగతి పరుస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆరోగ్య అవగాహన సదస్సు మొదలవుతుందని పేర్కొన్నారు. పరిపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షించే ప్రజలందరూ సదస్సుకు హాజరుకావాలని కోరారు. అనంతరం క్యాన్సర్ నివారణ దివ్య ఔషదాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

'మీ సేవ'లో రిజిస్ట్రేషన్ సేవలు

ప్రజాశక్తి-గన్నవరం : మీసేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభమైనట్లు గన్న వరం మీసేవ కేంద్రం నిర్వాహకులు కె. యస్. ఆర్ కుమార్ గుప్త తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్యుమెంట్లు, అగ్రిమెంట్లు, స్థలాలు పొలాలు రిజిస్ట్రేషన్లు వంటి సేవలు మీ సేవలో సక్రమంగా పూర్తి చేసి ఇవ్వడం జరుగు తుందని చెప్పారు. స్టాంపులు కావాలన్నా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధానం తీసుకువచ్చిందని వివరించారు.

రామకృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి-పెదపారుపూడి : మార్కెట్ యార్డ్ వైస్ చైర్ పర్సన్ గుమ్మడి రామకృష్ణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పెదపారుపూడి తన స్వగహంలో గుమ్మడి చిత్రపటానికి వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమని పూలమాలవేసి మంగళవారం నివాళులర్పించారు. ఈ కార్య కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ల వైసిపి సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, మాజీ జడ్పిటిసి మూల్పూరి హరీష, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, చిగురుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించటానికి గన్నవరం మండలం గొల్లనపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఐఐటి యూనివర్సిటీ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌తో ఎలా చదవాలి, చదువులో వైఫల్యాలను ఎలా నివారించుకోవచ్చు అన్నదానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెడ్ మాస్టర్ జగదీశ్వరరావు అధ్యక్షతన సదస్సు జరిగింది. గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజాబెత్ రాణి హాజరయ్యారు. వారికి నగదు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాణి తదితరులు పాల్గొన్నారు

సిసి రహదారి నిర్మాణం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురు గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు మంగళవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి మంజూరు చేసిన రూ.10లక్షలు నిధులతో నడకుదురులోని గౌడపాలెం ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ సురేష్ బాబు తెలిపారు. గత 30 ఏళ్లుగా ఈ రహదారి అభివద్ధికి నోచుకోని నేపథ్యంలో ప్రజల ఇబ్బంది గమనించి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి హరిబాబు, వార్డ్ సభ్యురాలు జంపాన కోటేశ్వరమ్మ, వైసీపీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిసి రహదారి నిర్మాణం చేపడుతున్న దృశ్యం



రంగా ఆశయసాధనకు కృషి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం నందు మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వంగవీటి మోహన్ రంగ అభిమానులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగ ఒక వర్గానికి, ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆరాధ్య దైవంగా భావించే గొప్ప వ్యక్తి అని అన్నారు. తెలుగు జాతి గర్వించే నేతగా ఉమ్మడి రాష్ట్రాల చరిత్రలో ఆయన నిలిచిపోయారని తెలిపారు. జులై 4వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే మహానేత వంగవీటి మోహన్ రంగా జయంతి కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం వంగవీటి రంగా జయంతి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, శ్రీకష్ణదేవరాయ సేవా సమితి అధ్యక్షులు యలమంచి రాజేంద్ర, గోపాలకష్ణ సహకార బ్యాంక్ ప్రెసిడెంట్ కోలపల్లి బుల్లిబాబు, వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ అధ్యక్షులు ఆవుల విజయ్, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, ప్రభుత్వ హాస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి : ఎంఇఒ

ప్రజాశక్తి-గంపలగూడెం: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పిడివిఎల్ నరసింహారావు తెలిపారు. మండల వ్యాప్తంగా మంగళవారం అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇంచార్జ్ బొల్లె పోగు కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం, అమ్మఒడి, పాఠ్యపుస్తకాలు, డ్రస్సులు, తదితర 11 రకాల సౌకర్యాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులచే చదువు అందించబడుతుందని తెలిపారు. పాఠశాల సమయం అనంతరం ఇంటి వద్ద కూడా పిల్లల యొక్క పరిస్థితులపై తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే పాఠశాలలకు వచ్చి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని నరసింహారావు కోరారు.

రుణాల రికవరీలో కనుమూరు పిఎసిఎస్ రికార్డు

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని కనుమూరులో గల పిఎసిఎస్ 2022 - 23 సంవత్సరానికి గాను 30 కోట్లు రైతులకు రుణాలు అందజేసింది. పిఎసిఎస్ పరిధిలో కనుమూరు, అనుములంకల్లో 1,142 మంది రైతులకు రుణాలు ఇచ్చినట్లు సీఈఓ ఉస్మాన్ తెలిపారు. ఈ విషయమై కేంద్ర బ్యాంక్ చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు, మేనేజర్ ఎస్ కనకదుర్గలు అభినందించారు. చైర్మన్ చెరుకు భాస్కర్ రెడ్డి, సీఈవో ఉస్మాలను ఈ సందర్భంగా సత్కరించారు.



కౌలు కార్డులిచ్చి రుణాలివ్వాలి : సిపిఎం



సమావేశంలో మాట్లాడుతున్న డివి కృష్ణ

ప్రజాశక్తి-నందిగామ: కౌలు రైతులకు భూయజమాని సంతకం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం గిట్టుబాటుగాక కౌలు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. కౌలు రైతులు అప్పులపాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలువురు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇవ్వాలని రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాలు పోరాడుతున్న ప్రభుత్వము కార్డులు ఇవ్వకుండా అనేక సాకులు చూపుతున్నాయిని విమర్శించారు. భూ యజమాని సంతకం లేకుండా క్షేత్రస్థాయిలో భూమి సాగు చేసుకుంటున్నా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు నిరసనగా ఈ నెల 30న నందిగామ గాంధీ సెంటర్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కటార్ గోపాల్, నాయకులు కాసిం, కర్రి వెంకటేశ్వరావు, గోపి నాయక్ పాల్గొన్నారు.

వేదాద్రి-కంచెల ఎత్తిపోతలకు మరమ్మతులు చేయండి



వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: మరమ్మతులకు గురై కళావిహీనంగా ఉన్న వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకం పున:నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి వ్యవసాయ సీజన్లో సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నందిగామ ఆర్డీవో కార్యాలయంలో రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకం ఫేజ్ ఒకటి కింద 8683 ఎకరాలు, ఫేజ్ 2 కింద 8683 ఎకరాలు కలిపి మొత్తం 17,86 ఎకరాల సాగుభూమి విస్తీర్ణంలో ఉందని ఉందని చెప్పారు. గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహణ సరిగా లేక ఉన్న మెరీటర్లు పంపు చెట్లు పాడైపోయి పనిచేయడం లేదన్నారు. నందిగామ, జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు స్పందించి వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు నిధులు కేటాయించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, రాయుడి వెంకటేశ్వరరావు, షేక్ అస్రాపు, సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రాలలో సబ్‌కలెక్టర్ పర్యటన



ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని చంద్రాల గ్రామంలో మంగళవారం విజయవాడ సబ్ కలెక్టర్ అతిథి సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న జగనన్న కాలనీ గహ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం 100 మంది లబ్ధిదారుల కోసం నూతనంగా నిర్మించబోయే జగనన్న కాలనీ ఏర్పాటుకు సేకరించవలసిన స్థలాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కుమారి ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



రోగులను పరామర్శిస్తున్న హైకోర్టు న్యాయవాది హనుమంతరావు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం హైకోర్టు న్యాయవాది హనుమంతరావు దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌ను మంగళవారం సందర్శించారు. రోగులకు డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను గురించి రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల గురించి ప్రత్యక్షంగా హాస్పటల్ సూపరింటెండెంట్ సమక్షంలో రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వారు అందిస్తున్న ఆహారం నాసిరకంగా ఉందని మధ్యాహ్నం రెండు గంటల తర్వాత నుండి అర్ధరాత్రి సమయంలో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండరని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రమైన బెడ్ షీట్లు అనేవి ఏమీ లేవని, డ్యూటీ డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండరని, హాస్పిటల్ ప్రాంగణంలో శానిటేషన్ , బ్లీచింగ్ అలాంటి ఏమీ కూడా చల్లించలేదని, క్యాజువల్టీలో ఉన్న స్టాఫ్ రోగులు పట్ల మర్యాదగా ప్రవర్తించాలని కోరారు. హాస్పిటల్ యాజమాన్యం సరి చేసుకొని ఏరియా హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు మంచి ఆహారాన్ని అందించి వారికి మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. ఆస్పత్రి సూపర్నెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తున్నారని రోగులకు రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.

వాహనదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక ఎస్సై పి రాంబాబు మంగళవారం సాయంత్రం తోటమూల సెంటర్లో సాధారణ వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో కొన్ని వాహనదారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనానికి అవసరమైన ముఖ్యపత్రాలను దగ్గర ఉంచుకోవాలని, అదేవిధంగా ఎప్పటికప్పుడు వాహనానికి అవసరమైన టాక్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ తదితర అన్ని అంశాలను సంతప్తిగా ఉండాలని తెలిపారు. ప్రమాదాలకు జరిగితే తిరిగి తేలేమని, ముందుగానే జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని వివరించారు. వివిధ లోపాలతో ఉన్న వాహనదారులకు ఫైన్ విధించారు.

పోలవరం యాత్రకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-నందిగామ

పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్రకు సంఘీభావంగా నందిగామ పట్టణంలో మంగళవారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. నందిగామ రైతు పేట, ఎన్టీఆర్ రోడ్డు, గాంధీ సెంటర్, మెయిన్ బజార్ ,లక్ష్మీ ప్రసన్న సెంటర్, వాసవి మార్కెట్,రథం బజారు, పాత బస్టాండ్, రామన్నపేట రోడ్డు పలు ఏరియాల్లో ప్రతి షాపుకు తిరిగి విరాళాల సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కట్టార్పు గోపాల్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల పోరుకాక మహా పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం పరిహారం ఇవ్వాలని, గోదావరి వరదల నుండి రక్షించడానికి ప్రభుత్వాలు ముందస్తు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు గత ఏడాది వరదల్లో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని తప్పుల తడకగా ఉన్న కాంటూరు లెక్కలను మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ నాయకులు సయ్యద్ ఖాసిం, కర్రీ వెంకటేశ్వరరావు, గోపి నాయక్ ,ఏ వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

పోలవరం నిర్వాసితుల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వత్సవాయి: విజయవాడలో జరిగే పోలవరం నిర్వాసితుల మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.సైదులు కోరారు. వత్సవాయి సిపిఎం కార్యాలయంలో పోలవరం నిర్వాసితుల మహా ధర్నా వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోలవరం పోరుకేక మహాపాదయాత్ర జూన్ 20 నుండి ప్రారంభమై జూలై 4 వరకు 15 రోజుల పాటు జరుగుతుందన్నారు. వచ్చే నెల యాత్ర ముగింపు సందర్భంగా విజయవాడ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.రమేష్, ఎం.చంద్రశేఖర్ బి.రాము, కె.కొండయ్య, ఎస్.రవి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం తారకరామా నగర్‌లో గత నాలుగు రోజులుగా కృష్ణా వాటర్ రాకపోవటంతో టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో తాగేందుకు మంచినీరు కూడా కరువైందని, స్థానిక శాసనసభ్యులు ఇకనైనా కళ్ళు తెరిచి తాగునీరు ఇప్పించి ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని అందించారని నీటి కొరత లేకుండా సమస్యను పరిష్కరించేవారున్నారు. ఇకనైనా ఎమ్మెల్యే వసంత ప్రగల్బాలు మాని ప్రజా సమస్యలను పరిష్కరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాధాకష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, వెంకటనారాయణ, బెనర్జీ పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి

- కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టితో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. కృష్ణాజిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలు సేకరించిన ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ రు.12.12 లక్షల



మొత్తాన్ని మంగళవారం స్పందన మీటింగ్ హాల్లో జిల్లా/మండల సమాఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలు కొద్ది గ్రూపులుగా ప్రారంభమై నేడు వేలాది గ్రూపులుగా 85 లక్షల మంది సభ్యులుగా అభివద్ధి చెందాయనీ, సుమారు 8 వేల కోట్ల రూపాయల పొదుపు సాధించాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, 2000 కోట్లు స్త్రీనిధి రుణాలు మహిళా సంఘాలు పొందుతూ సామాజిక పెట్టుబడి నిధిగ మరో 600 కోట్లు రొటేట్ చేస్తూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాయని అన్నారు ప్రభుత్వం వైయస్సార్ ఆసరా పథకం కింద 2019 ఏప్రిల్ 9 నాటికి రాష్ట్రంలో మహిళా సంఘాలు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేస్తూ ప్రతి ఏడాది సుమారు 6000 కోట్లు తిరిగి నాలుగు విడతల్లో సభ్యులకు చెల్లిస్తోందని వారి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తోందని అన్నారు. సున్నా వడ్డీ పథకం కింద మరో 1400 కోట్లు ప్రభుత్వం మాఫీ కింద జమ చేస్తోందన్నారు. దేశ రక్షణ మన భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు కోసం ప్రాణాలు పణంగా పెట్టి రక్షిస్తున్న సైనికుల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతగా జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలు ఒక్కో సభ్యురాలు ఐదు రూపాయల చొప్పున రు.12,12,667 సేకరించి సైనిక సంక్షేమానికి అందించడం అభినందించదగినదనీ అన్నారు. చేసేది చిన్న సహాయమైన స్వయం సహాయ సంఘాల నెట్వర్క్ వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య మండల సమాఖ్య సభ్యులను ఏపీఎంలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ కళ్యాణ వీణ, పిడి డిఆర్డిఏ పి ఎస్ ఆర్ ప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు టి. నాగమునెమ్మ, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, జిల్లా /మండల మహిళా సమాఖ్య సభ్యులు, ఏపిఎంలు పాల్గొన్నారు.



కృష్ణా యూనివర్సిటీ విసికి సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీలో ఉపకులపతి ప్రొఫెసర్ రామ మోహనరావును బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా శేకుబోయిన మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీ పరిధిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సకాలంలో మార్క్ లిస్టులు అందజేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. దీనిపై ఉపకులాపతి సానుకూలంగా స్పందించి తక్షణమే డిగ్రీ విద్యార్థులకు త్వరితగతిన మార్క్ లిస్ట్ లు అందే విధంగా చర్యలు తీసుకొన్నందుకు ఆయనకు బీ.సీ సంఘం తరపున కతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలిపినట్లుగా సుబ్రమణ్యం అన్నారు.అనంతరం ఆయనను పుష్పగుచ్ఛం, దుశాలువాతో ఘనంగా సత్కరించినట్లుగా శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సి పట్టణ అధ్యక్షులు తోట బాబు, విశ్వ నాథ పల్లి సుబ్రహ్మణ్యం, పుట్టి రాజశేఖర్, చేబోయిన కోటేశ్వరరావు, ఎం.పవన్ కుమార్,సి.హెచ్. రాము, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పరిసరాల పరిశుభ్రత పాటించి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సర్వారాయుడు అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవం పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, మెదడువాపు, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులపై అవగాహన కల్పించి, ఆవ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. నివాసాల పరిసరాల్లో నీరు నిల్వకుండా చూడాలని, ప్రతిశుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, గుమ్మాలు, కిటికీలకు దోమలమెస్ అమర్చుకోవాలని సూచించారు. ఈవిషయమై తలితండ్రులకు అవగా హన కల్పించాలన్నారు. పట్టణంలో కుష్టువ్యాధి సర్వే జరుగుతుందని శరీరంపై స్పర్శ లేని గోధుమ రంగు మచ్చులు, మరే ఏవిధమైన మచ్చులు ఉన్నయెడల వార్డు సచివాల య ఆరోగ్య సెక్రటరీ, ఆశావర్కర్లకు తెలియజేయాలని హెల్త్ సూపర్ వైజర్లు కొలుసు శ్రీనివాస రావు, అంకిరెడ్డి అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు శారద, పేరెంట్స్ కమిటీ చె ర్మన్ సుధా కరరావు, సభ్యుడు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు జీవీ రమణ జీఆర్ఎం లాల్ పాల్గొన్నారు.



వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని. సిపిఎస్ రద్దు చేయాలని పిఆర్సి తదితర బకాయిలు చెల్లించాలని. పాఠశాల విద్యా వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్న జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని. వినతి పత్రంలో ఎమ్మెల్యే అని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి సాంబశివరావు. అవనిగడ్డ మండల యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె జివేంద్రరావు. ఎన్ శ్రీకాంత్. మోపిదేవి మండల జనరల్ సెక్రెటరీ సింహాద్రి. శ్రీనివాసరావు. శివరామకష్ణ కొండవీటి అశోక్. వివి గోవిందరావు. ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు


ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

కౌలు రైతుల గుర్తింపు కార్డులు అందజేత



ప్రజాశక్తి-ఘంటసాల : పంట సాగు హక్కుదారు పత్రాలు (సీసీఆర్సీ) కౌలు రైతులకు ఎంతో ప్రయోజనకరమని లంకపల్లి గ్రామ సర్పంచ్ దున్నా విజయలక్ష్మి అన్నారు. మంగళవారం లంకపల్లి గ్రామంలో రైతులు, కౌలు రైతులకు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన 9 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఆమె చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, రైతు భరోసా పథకానికి, ఇతర ప్రభుత్వ పథకాలు పొందేందుకు సిసిఆర్సి కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విఆర్వో కర్రా నాగరాజు మాట్లాడుతూ 11 నెలల కాలపరిమితి మాత్రమే ఈ కార్డులకు ఉంటుందని చెప్పారు. భూ యజమానులు కౌలు రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏ యువశ్రీ పాల్గొన్నారు.

ఎన్టిఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎర్నేని సీతాదేవి,మాజీ ఎమ్మెల్యే రావి వేంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వెనిగండ్ల రాములతో కలిసి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నియంత జగన్ పరిపాలనలో రాష్ట్రంలో అతి దారుణాలు జరుగుతున్నాయ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ట్రైలర్ మాత్రమేనని, దసరాకు వచ్చే మెయిన్ మేనిఫెస్టోతో వైసిపి అడ్రస్ గల్లంతు కావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



పరిహారం ఇవ్వాలని రైతుల వినతి

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : ఆంధ్రప్రదేశ్ ఇండిస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపిఐడిసి) చైర్మన్ బండి. పుణ్యశీలని మంగళవారం మంగళగిరిలో మల్లవల్లి రైతులు కలసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. తమకు రావాల్సిన నష్టపరిహారం గురించి వివరించారు. 2016 లో మల్లవల్లి పారిశ్రామిక వాడకు భూములు ఇచ్చామని , నాటి నుండి నేటి వరకు తమకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు. 8 సంవత్సరాలగా అధికారులు చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని అన్నారు.15 రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని ఏపిఐఐసి జోనల్ మేనేజర్ హామీ ఇచ్చిన మాట తప్పారని అన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న రైతులపై పోలీసులు అటెంప్ట్ మర్డర్ కేసులు పెట్టి రిమ్మండ్ కి పంపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కష్ణజిల్లా అధికార ప్రతినిధి, శివరామకష్ణ , విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు , నాయకులు కోలా సతీష్, రైతులు చిన్నాల. సత్యనారాయణ వరప్రసాద్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆర్టిసి బస్సుల్లో ప్రయాణం సురక్షితం

- కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారిణి వాణిశ్రీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువని జిల్లా ప్రజా రవాణా అధికారిణి ఏ. వాణిశ్రీ పేర్కొన్నారు.మంగళవారం మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో డిటిఓ ఛాంబర్ లో ఇటీవల నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన కష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారిణి ఏ వాణిశ్రీ, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ ప్యాసింజర్ వాహనాలలో కంటే ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సౌకర్యవంతం అని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ కష్ణా జిల్లా పరిధిలోని 5 డిపోల నుండి మొత్తం 427 బస్సు



సర్వీసులు ఉన్నాయన్నారు. కొన్ని సుదూర ప్రాంతాలకు గరుడ, ఆంధ్ర ఎ.సి, సూపర్ లగ్జరీ, స్టార్ లైనరు వంటి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని చెప్పారు. మచిలీపట్నం-విజయవాడ, గుడివాడ-విజయవాడ మధ్య ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, నాన్ స్టాప్ సర్వీసులు ఉన్నాయని, గ్రామీణ ప్రాంత ప్రయాణీకులకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, నగర ప్రాంత ప్రయాణీకుల సౌకర్యార్థం 92 సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు నడపబడుతున్నట్లు తెలిపారు. పై మార్గాలలో రోజుకు 1.40 లక్షల కిలోమీటర్లు బస్సులు నడుపుతూ, 0.91 లక్షల ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తూ రూ 54.62 లక్షల ఆదాయం ఆర్జిస్తున్నామని వివరించారు. విద్యార్థుల ప్రయాణ కష్టాలకు ప్రభుత్వం చెక్ పెట్టిందని డిటిఓ వాణిశ్రీ వివరిస్తూ, పాఠశాలల్లో 12 ఏళ్ళ లోపు బాలురు, 18 ఏళ్ళ లోపు బాలికలకు ఉచిత బస్సు పాసులు, రాయితీపై పాసులు జారీ చేయటం అందుబాటు సమయాల్లో ఆర్టీసీ సర్వీసులు నడిచే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. దీంతో విద్యార్థులు ఇటు పాఠశాలలు, కళాశాలకు తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా గమ్యానికి చేరుకుంటారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల వద్దకే ఆర్టీసీ బస్సు పాసుల పంపిణీ కార్యక్రమం చేపట్టి, ఉచిత పాసులు, రాయితీ పాసులు అందించటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అంగన్వాడీల ధర్నాపై విస్తృత ప్రచారం

కంకిపాడు : ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీల వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, మిగిలిన అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 10, 11 తేదీల్లో మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో జరిగే 36 గంటల నిరసన దీక్షను విజయవంతం చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. కంకిపాడు, ఉయ్యూరు, పెనమలూరు సెక్టార్ మీటింగ్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చౌటపల్లి రవి, సిఐటియు కంకిపాడు మండల కార్యదర్శి నరేష్, అంగన్వాడీ ప్రాజెక్టు లీడర్ రేవతి తదితరులు పాల్గొని ధర్నా విజయవంతానికి పిలుపునిచ్చారు.




మాట్లాడుతున్న చౌటపల్లి రవి

కార్మికుల సమ్మె నోటీసు

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. జూలై 10వ తేదీ నుండి తమ సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంటూ యూనియన్ నేతలు నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉప్పాడ త్రిమూర్తులు, కార్యదర్శి చొప్పవరపు రత్న కరుణ, కోశాధికారి తాటిపర్తి వెంకటరెడ్డి, నాయకులు అన్నే గోపాలకష్ణమూర్తి, చిట్టిబాబు, ఎస్‌కె.మస్తాన్ వలి, సిఐటియు పెనమలూరు మండల ఉపాధ్యక్షులు మధిర ఏడుకొండలుతోపాటు ఏసు. జోజి మేరీ. బుజ్జులు, ఝాన్సీ పాల్గొన్నారు.





ఇపిఎఫ్‌పై 'నిధి ఆప్కే నిఖత్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగుల భవిష్య నిధికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో భాగంగా గుంటూరులోని ఇపిఎఫ్ రీజనల్ కార్యాలయం ఆధ్వర్యాన మంగళవారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ కార్యాలయంలో 'నిధి ఆప్కే నిఖత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పి.జవహర్‌లాల్ మాట్లాడుతూ పిఎఫ్‌కు సంబంధించిన ఉద్యోగులు, యజమానులు, పింఛనుదారులకు ఇపిఎఫ్‌పై అవగాహన కల్పించినట్లు చెప్పారు. అధిక పింఛను పొందేందుకు ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. అధిక పింఛనుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇపిఎఫ్ కార్యాలయంలో తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ కార్యాలయ అధికారులు కె.శ్రీనివాసరావు, శివశంకర్, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ నేతల అరెస్టు సరికాదు

పెనమలూరు : రాష్ట్రంలో పశు సంవర్తక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేసి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో శాంతియుతంగా నిరసన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను, యానిమల్ హస్బెండరి అసిస్టెంట్ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ ఖండించారు. పెనమలూరు మండలం పోరంకిలోని సిఐటియు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



మొదటి పేజీ తరువాయి

చిన్న పరిశ్రమలకు 'షాక్'

ఎప్పుడూ లక్ష రూపాయలలోపు బిల్లు వచ్చేది. తాజాగా ఈ ఏడాది మేలో వినియోగానికి 2 లక్షల 59 వేల 115 రూపాయల బిల్లు వచ్చింది. దీంతోపాటు ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.5,250, కస్టమర్ సర్‌ఛార్జీలు రూ.938, వినియోగానికి సంబంధించిన పన్ను (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) రూ.37,547, ఇంట్రస్టు ఇడి రూ.260.33, సర్ ఛార్జీ రూ.2144.64, ట్రూ అప్ ఛార్జీలు రూ.9,861.37, రెండేళ్ల క్రితం 2021 మేకు సంబంధించి ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.7,475.40, ఈ ఏడాది ఏప్రిల్‌కు సంబంధించి ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.11,422లు మొత్తం కలిపి రూ.3,34,015 బిల్లు అయింది. అరియర్స్ 2 లక్షల 48 వేల 721 రూపాయలు కలిపి మొత్తంగా వచ్చిన రూ.5,82,736 బిల్లు చూసి యజమాని గుడ్లు తేలేశాడు. ఈ మొత్తం బిల్లులో ఇతర ఛార్జీలే రూ.74,900 ఉన్నాయి. ఇక గతంలో రెండు మూడు వేలు బిల్లులు చెల్లించే వెల్డింగ్, లేత్, డ్రిల్లింగ్ వర్కులకు చేసే చిన్న చిన్న దుకాణాలకు బిల్లు రెట్టింపు అయింది. సర్వీసు నంబర్ 61112910210066కు సంబంధించి మేలో విద్యుత్ వినియోగానికి అన్ని ఛార్జీలు కలుపుకుని రూ.6,777 బిల్లు వచ్చింది. గుడివాడ ఆటోనగర్‌లో రెండో లైన్‌లో కేవలం రెండు ట్యూబ్‌లైట్లు వినియోగించే ఒక చిన్న దుకాణానికి మార్చిలో రూ.270 బిల్లు వచ్చింది. మేలో రూ.350 పెరిగింది. గుడివాడ పరిసరాల్లో 30 వ్యవసాయ ఉపకరణాల తయారీ పరిశ్రమలు, 25 లారీ బాడీ బిల్డింగ్ వర్క్ షెడ్లు, 15 ఐస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. విద్యుత్ భారాలతో ఈ పరిశ్రమల యజమానులు ఆందోళన చెందుతున్నారు. వర్కు చేస్తే కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయనే కారణంతో షెడ్లలో ఆదివారాల్లో పనిచేయడాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఎక్కువ మొత్తంలో పని ఉన్నప్పుడు మాత్రమే పరిశ్రమలను రన్ చేస్తున్నారు. పరిశ్రమ సామర్థ్యానికి తగిన మొత్తంలో ఆర్డర్ వచ్చినప్పుడే పనులు చేస్తున్నారు. దీని ప్రభావంతో ఈ ప్రాంతంలో పరిశ్రమల్లో పనిచేసే 600 మంది కాంట్రాక్టు, పీస్ వర్కు కార్మికులు ఆదాయాలు తగ్గిపోయాయి.

గ్రంథాలయ సంస్థలో అక్రమాలు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి ఎనిమిది నెలలు వేతనాలు చెల్లింపులకు సహకరించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈవ్యవహారం వెలుగు చూడటంతో వీరిద్దరు సెలవుపై వెళ్లినట్లు తెలిసింది.

చైర్‌పర్సన్‌కు తెలియకుండా జాగ్రత్తలు

విచారణలో జాప్యం

ఈ వ్యవహారం తర్వాత గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా జమల పూర్ణమ్మ బాధ్యతలు స్వీకరించారు. కానీ ఈ వ్యవహారాన్ని అధికారులు ఆమె దృష్టికి తీసుకెళ్లలేదని తెలిసింది. ఈక్రమంలోనే అక్రమాలపై విచారణ ముందుకు సాగడం లేదనే చర్చ సాగుతోంది.

మిర్చి...'సెంచరీ'

కూడా సగానికి సగం పడిపోయాయి. మరోవైపు భారీగా పెరిగిన కూరగాయల ధరలతో సామాన్య, దిగువ మధ్యతరగతి ప్రజలు వాటిని కొనాలంటేనే భయపడిపోవాల్సి వస్తోంది. వీటితోపాటు గ్యాస్, నూనె ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద వర్గానికి చెందిన నలుగురున్న కుటుంబంలో కూరలు చేయడమే మర్చిపోయారు. పచ్చి మిర్చి, టమాటా ధరలతో కనీసం పచ్చడి చేసుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉందని కృష్ణలంకకు చెందిన హమాలీ కార్మికుడు వెంకటేశ్వరరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.

మరింత మెరుగ్గా తెలుగు భాష అమలు

ప్రభుత్వ ప్రైవేట్ సమాచారం తెలిపే బోర్డులు తెలుగులో ఉండేలాను ద్విభాషా సూత్రం ప్రతిపాదికగా తెలుగు ఇంగ్లీష్ భాషలో తెలిపేలా నగరపాలక సంస్థ కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు. ఈసమావేశంలో తెలుగు అధికార భాష సంఘం సభ్యులు జయచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారున. అనంతరం విజయబాబు తెలుగు సాహితీ ప్రముఖులతో చర్చా గోష్టి నిర్వహించారు. పలువురు సాహితీ వేత్తలు తమ అభిప్రాయాలను, సూచనలను అధికార భాష సంఘం దృష్టికి తీసుకువచ్చారు.

సాహితీవేత్తలకు ఘన సత్కారం

డా. విఎస్ మంగాదేవి, డా. గుమ్మాసాంబశివరావు, డా. కప్పగంతు రామకృష్ణ, డా. శివకుమార్, డా. ఎస్ వెంకటేశ్వరరావు, డా. పంతుల వెంకటేశ్వరావు, డా.సత్యశ్రీనివాస్, డా.వి.శివరామకృష్ణమూర్తి డా. చలపతిరావు, డా. కావురి సత్యవతి,డా కె. సురేష్‌కుమార్, డా. నరసింహులు, డా.విజయకుమార్, డా.ఎస్ సత్యనారాయణ, డా. కన్నమనాయుడులను ఘనంగా సత్కరించారు.

కలిమిశ్రీకి 'కుసుమ ధర్మన్న' సాహిత్య సేవా పురస్కారం


ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడకు చెందిన కె.కలిమిశ్రీకి 'కుసుమ ధర్మన్న' సాహిత్య సేవా పురస్కారం లభించింది. కలిమిశ్రీ గత మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగంతో మమేకమై వున్నారు. ఆంధ్రపత్రికతో మొదలైన ఆయన ప్రస్థానం ఆ తరువాత ఆంధ్రజ్యోతి, జ్యోతిచిత్ర, విద్య, ధ్యానమాలిక, రేపటికోసం పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. భారతి సాహిత్య మాసపత్రిక చివరి మూడు సంచికల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం 16 సంవత్సరాలుగా నవమల్లెతీగ సాహిత్య మాసపత్రికను నిరాటంకంగా నడుపుతున్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, మల్లెతీగ సాహిత్యసేవాసంస్థల ద్వారా పలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ కవులు, కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఈనేపథ్యంలో జూలై 16న విజయవాడలో కుసుమ ధర్మన్న సాహితీ కళాపీఠం నిర్వహించే కార్యక్రమంలో ఆయన 'కుసుమ ధర్మన్న' సాహితీసేవా పురస్కారాన్ని అందుకోనున్నారు.



సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావుకు పరామర్శ

హనుమాన్‌జంక్షన్ : కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావును సి.ఆర్.మీడియా అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ పరామర్శించారు. ఇటీవల జరిగిన బై పాస్ సర్జరీ నుండి కోలుకుంటున్న ఆయనను మంగళవారం ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. అనంతరం సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఆయన ఆరోగ్య పరిస్థితిని ఫోనులో వివరించారు. రంగారావును కొమ్మినేని ఫోన్‌లో పరామర్శించారు. రంగారావును పరామర్శించిన వారిలో చైర్మన్ ఓఎస్‌డి ఎస్. శ్రీనివాస జీవన్, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు తదితరులు ఉన్నారు.

విద్యా కానుకలతోనే విద్యార్థులను పాఠశాలలకు పంపాలి


మొవ్వలో...


అవనిగడ్డలో...

ప్రజాశక్తి - మొవ్వ : పాఠశాల పునః ప్రారంభం రోజున పంపిణీ చేసిన జగనన్న విద్యా కానుక లైన బూట్లు, మేజోళ్ళు, బ్యాగులు, యూనిఫారం తోనే పిల్లలను పాఠశాలకు పంపి ప్రభుత్వ లక్ష్యాలను అమలు పరచాలని ప్రధానోపాధ్యా యులు ఎన్.ఎస్. సాయికుమార్ సూచించారు. మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ మీటింగ్ కు సంబంధించి పలు సూచనలను చేశారు. విద్యార్థులకు అందజేసిన యూనిఫారంను వెంటనే కుట్టించాలని పేర్కొంటూ దీనికి సంబంధించిన కుట్టుకూలీ విద్యార్థి తల్లులకు జమపడే అమ్మ ఒడి నిధులతో పాటు కలిపి వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. సమావేశంలో అమ్మ ఒడి, జగనన్న ఆణిముత్యాలు, ఉయ్ లవ్ రీడింగ్, ఆయాల నియామకం, రాగి జావ, జగనన్న గోరుముద్ద, గ్లాసుల పంపిణీ తదితరఅంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇదే సమయంలో సమావేశానికిహాజరైన తల్లిదండ్రులు పలు అంశాలపై తమ సందేహాలను వెలిబుచ్చగా వాటిని ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు నివత్తి చేశారు. ఉపాధ్యాయులు గుంటూరు వెంకట సత్య ప్రసాద్, జి ఉషారాణి, జె కవిత, శ్రీనివాస నెహ్రూ, హాస్టల్ వెల్ఫేర్ అధికారిణులు ఆలియా బేగం (బీసీ బాలికలహాస్టల్), శైలజ (ఎస్సీ బాలికల హాస్టల్) తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులంతా బుధవారం నుండి నూతన యూనిఫామ్ తో పాఠశాలకు తమ పిల్లలను పంపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సర్వేశ్వరరావు సూచించారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ఆణిముత్యాల పేరుతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన ఉప న్యాసాన్ని యూట్యూబ్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు వినిపించారు. ఆ ప్రసంగాన్ని పాఠశాల తెలుగు పండిట్ ప్రవీణ్ జగన్ ప్రసంగాన్ని తెలుగులో విద్యార్థుల తల్లిదండ్రులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సాంఘిక సంక్షేమ శాఖ వెనుకబడిన తరగతుల వసతి గహాలకు చెందిన వార్డెన్లు కూడా పాల్గొన్నారు



ఘనంగా వర్ల కుమార్‌రాజా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పుట్టినరోజు వేడుకలను పామర్రు లోని తన స్వగహంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఆ పార్టీ పెదపారుపూడి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబుల /ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి కుమార్ రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి కలపాల కిషోర్, దానబోయిన వెంకటనారాయణ, గోగం రామారావు, దగానిలెనన్, మోచర్ల బాలకష్ణ, గొరిపర్తి రవికుమార్, జాజుల రమేష్, తదితరులు తరలి వెళ్లి పాల్గొనిన వారిలో ఉన్నారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల విద్యాశాఖ అధికారి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నందిగామ ఎంఈఓ ఎం పద్మను సోమవారం సాయంత్రం నందిగామ మండల మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నందిగామ మండల అధ్యక్షురాలు ఆదురు సుశీల మాట్లాడుతూ నందిగామ మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన పెండింగ్ బకాయిలు తక్షణమే వచ్చే విధంగా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్యదర్శి తాటి తులసమ్మ, నాయకులు మల్లేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

9న ప్రజాచైతన్య వేదికను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో బహుజన నేతలు పర్యటిస్తున్నారు. జులై 9న మంగళగిరి ప్రజా చైతన్య వేదిక ప్రాంగణంలో జరిగే మనకోసం మన సభ కార్యక్రమం జయప్రదం చేయాలని గోడపత్రిక ఆవిష్కరించి, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జూలై 9న జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల నాగేశ్వరరావు, వెంకట్, చల్లా సుశీల, చైతన్య, రమాదేవి, శ్రీరాములు, పద్మ కుమారి పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాప

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ అభివద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని అన్ని విధాలుగా కషి చేస్తున్నారని, కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివద్ధిని చూడలేకపోతున్న ప్రతిపక్ష నేతలు దిగజారుడు రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ అన్నారు. బుధవారం స్థానిక 28వ వార్డు ఇందిరానగర్ కాలనీలో 60 లక్షల విధులతో నూతనంగా నిర్మించిన కల్వర్టు, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శశి భూషణ్ భూమి పూజ నిర్వహించి



శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మంగళవారం పట్టణంలో విద్యానగర్ లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు గారు మరియు 12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు.

వైసిపి మహిళా అధ్యక్షురాలి నియామకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన కాసరగడ్డ సీతాని జగ్గయ్యపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నియమించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, మండల సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల పాల్గొన్నారు.

మట్టి ఖర్చులు అందజేత

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ టౌన్ 7వ వార్డులో మర్కపుడి, బాబు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చు నిమిత్తం 10,000 రూపాయలు 7వ వార్డు కౌన్సిలర్ మాడుగుల నాగరత్నమ్మ , నందిగామ టౌన్ కార్యదర్శి బెజవాడ రాజశేఖర్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ శివకష్ణ , వెల్ఫేర్ సెక్రెటరీ రామకోటి వాలంటర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న వైసిపి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాజ్యాంగం ఎన్ని హక్కులు ఇచ్చిన వైసిపి ప్రభుత్వం హక్కులను కాలరాసి దళితులను అణగదొక్కు తోందని మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్రస్థాయి మాలల సదస్సుకు మచిలీపట్నం నుండి భారీ సంఖ్యలో మాలలు తరలి వెళ్లారు.మాలల ర్యాలీకి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జెండా ఊపి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.అనంతరం రవీంద్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి ఏలుబడిలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, దళితులను మర్డర్లు చేసి డోర్ డెలివరీ చేస్తున్న ప్రభుత్వం వైసిపి అన్నారు. ఇక్కడితో ఆగకుండా వారి ఆస్తులను లాక్కొని దౌర్జన్యాలు చేస్తున్నరన్నారు.చివరికి కూలి పనిచేసుకునేవారిపైనా కత్తులు, కర్రలు, ఇటుక రాళ్లతో దాడు చేస్తూ జగన్ రెడ్డి దళిత జాతిపై విషం కక్కుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి. బాబా ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కాగిత వెంకటేశ్వర రావు, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు, బురా? బాలాజీ పాల్గొన్నారు.


బహుమతి అందుకుంటున్న మైథిలి

కల్చరల్ ఫెస్టివల్ పోటీల్లో ప్రధమ స్థానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : జగన్నాథ రథయాత్ర పురస్కరించుకుని విజయవాడ ఇస్కాన్ టెంపుల్, జిజ్ఞాస ఇంటర్ ఫేస్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 22 నుండి 25 వరకు నిర్వహించిన ప్రెస్టేజియస్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఫెస్టివల్ రాత్ ఫెస్ట్-2023 పోటీల్లో గండిగుంట కు చెందిన ఎంవీఎస్ఎన్ మైథిలి సోలో ఫ్రీ స్టైల్ కేటగిరిలో ప్రధమ బహుమతి సాధించింది. ఎంసీ చిత్తరంజన్దాస్, గొల్లా నారాయణరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాప కుడు చక్రధరి ప్రభూజీ పరుచూరి విజయలక్ష్మి, ముఖుంద్ మాధవ్ ప్రభూజి చేతులు మీదుగా జ్ఞాపికలు, బహుమతులు, గుర్తింపు పత్రాలు అందుకుంది. ఇప్పటిరకు పలు ప్రాంతాల్లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు సాధించిన మైథిలి పలువురి ప్రశంసలు అందుకుంది.

జగనన్న సురక్షపై అవగాహన


అవనిగడ్డలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమం జగనన్న సురక్ష జనానికి శ్రీరామరక్ష లాంటిదని కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయ విభాగం కన్వీనర్ కడవకొల్లు నరసింహారావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామం సచివాలయం వద్ద సురక్ష కార్యక్రమం పై వాలంటీర్లు గహ సారధులు సచివాలయం కన్వీనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఏ పథకమైన అది ప్రజల సంక్షేమం కోసమే అన్నారు. ఇప్పుడు ఇంటింటికి వెళ్లి 12 రకాల సర్వీసులు ప్రజలకు అందుతున్నది లేనిది తెలుసుకొని లేనిపక్షంలో వెంటనే ఆ సమస్యను పరిష్కరించవలసి ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 99 శాతం పూర్తి చేశారని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వాటిని అమలు చేసేందుకు ఈ సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు వర్రే నరేష్ బాబు, మండల కాప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, సచివాలయం కన్వీనర్ గరికపాటి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ తుంగల వేణుగోపాల స్వామి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిం చాలని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఉల్లిపాలెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో సింహాద్రి రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. కష్ణ, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, గ్రామ సర్పంచి వెర్రి పావని, కష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం బసవయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు కటకం కుటుంబరావు, వెర్రి శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** గంపలగూడెం 1,2, వాసవీడు, కొత్తపల్లి, గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో వై పి రెడ్డి మంగళవారం ప్రారంభిం చారు. ఇప్పటివరకు జరిగిన సర్వేలో 2174 కుటుంబాలను సందర్శించి, 480 సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలో 21 సచివాలయాల పరిధిలో 24540 కుటుంబాలు ఉండగా జూలై 31 లోపు ఈ సర్వే ని పూర్తి చేయాలని క్రింది స్థాయి ఉద్యోగులకు తెలియజేశారు. స్థానిక ఈవో అండ్ పి ఆర్ డి బాబురావు, ఈవో జి శ్రీనివాస్ రెడ్డి, వెల్ఫేర్లు ఎం విజయకుమార్ పాల్గొన్నారు.

బక్రీద్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: బక్రీద్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరుల ప్రత్యేక ప్రార్ధనలకు ఏర్పాటు చేస్తున్న స్థానిక 37వ డివిజన్ గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌ను



మంగళవారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ మైనారిటీ సోదరులు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే బక్రీద్ పండుగ రోజున ఈ గ్రౌండ్ నందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించుకుంటారన్నారు. వారికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 37వ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: అన్నేరావు పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఈ రోజు పంచాయతీ చెరువుల చేపల వేలం బహిరంగ పాట జరిగింది. ఈ వేలం పాట లో ఊర చెరువు రూ.1.20 లక్షలకు మరియు కొప్పుల చెరువు రూ.1.17 లక్షలకు బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరిగింది. ఈ వేలం పాట కార్యక్రమంలో ఈఓ పీ ఆర్ అండ్ ఆర్డీ ఇంఛార్జి షేక్ మీరా, పంచాయతీ సర్పంచ్ బానవతు ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి వై.శివరంగారావు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం లోని ఒక నిరుపేద కుటుంబం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక మైలవరం లయన్స్ క్లబ్ వారు 30 వేల రూపాయలు నిరుపేద కుటుంబానికి అందజేశారు. మైలవరం లయన్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా,మల్టిపుల్ కౌన్సిల్



చైర్మన్ ఎస్ వి ఎస్ నివతరావు, పిఎంసిసి ముల్పూరి ఉపేంద్రల చేతుల మీదుగా ఈ నగదును మాదల గీత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి గుప్తా హరీష్ కుమార్, ట్రెజరర్ దినేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కోతుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-మైలవరం: కోతుల నివారణకు ఎట్టకేలకు పంచాయతీ అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో ఇంటి నుంచి బయటకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావాలసిన పరిస్థితి నెలకొంది. పాఠశాలకు వెళ్లే కోతులు దాడి చేయడంతో పలువురు విద్యార్థులు గాయాలైన సంఘటనలు గతంలో జరిగాయి. ఈ విషయాన్ని అనేక ప్రసార మాధ్యమాలలో, వివిధ దినపత్రికలలో వార్తలు ప్రచురితమైన సంబంధిత అధికారుల నుండి స్పందన కరువైంది. ఇటీవల కాలంలో కొంతమంది స్థానికులు కోతుల వల్ల వారు పడుతున్న సాధక బాధకాలను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన వసంత వెంటనే కోతుల నిర్మూలనకు తగిన ఏర్పాట్లు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. వసంత ఆదేశాల మేరకు కోతుల గుంపును పట్టుకునే వారిని గుర్తించి వారిని గ్రామంలోకి రప్పించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ఎస్విఆర్. జి. ఎస్.ఆర్ బాలుర ఉన్నత పాఠశాల హై స్కూల్ నందు కోతులు గుంపును పట్టుకునేందుకు బోనులను ఏర్పాటు చేసి వాటిని బంధించారు. ఇదేవిధంగా గ్రామంలోని అన్ని ప్రదేశాలలో కోతుల గుంపును పట్టేవారు వాటిని బంధించి సుదూర ప్రాంతాల్లో వదిలే ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ మంజు భార్గవి, కార్యదర్శి రఫీ మంగళవారం తెలిపారు.

'లీజు స్థలాల్లో శాశ్వత నిర్మాణాలు చేపట్టొద్దు'



లీజుదారుడు చేస్తున్న శాశ్వత నిర్మాణం

ప్రజాశక్తి-నందిగామ

తాత్కాలిక కట్టడాల నిబంధనల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ భూమిని వేలం పాటలో దక్కించుకోని, నందిగామ పట్టణ నడ్డి బొడున శాశ్వతం కట్టలు నిర్మిస్తున్న అగడాలకు ఎన్టీఆర్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ చెక్ పెట్టారు. సామాజిక మాధ్యమాల్లో, పత్రికలలో వచ్చిన వార్త కథనాలకు స్పందించిన సహాయ కమీషనర్ మంగళవారం శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్న నందిగామ పట్టణం లోని చందర్లపాడు బస్టాండ్ ప్రాంతం లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థలాన్ని పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత నిర్మాణాలు ఎలా చేస్తున్నారంటూ వేలం పాటలో స్థలాన్ని దక్కించుకున్న పాటదారుడిన్ని నిలదీశారు. పాటదారుడు తనకు శాశ్వత నిర్మాణాలు చేసుకోవడానికి అనుమతి ఉందని, అలాగే తానే లీజు కాలం పూర్తి అయిన తరువాత ఎలాంటి తిరిగి పరిహారం పొందకుండా వదిలి వెళ్లనని ఇడుకు హామీ పత్రం ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ శాశ్వతం కట్టలు నిర్మాణం నిబంధనల విరుద్ధమని, ఉన్నతాధికారుల అనుమతిలు తీసుకు వచ్చే వరకు నిర్మాణ పనులు నేను నిలిపి వేయాలని అక్కడ ఉన్న పాటదారుకి, శివాలయం ఇఒకు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారం తాత్కాలిక కట్టడాలు ఏర్పాటు చేయవలసిన పాటదారుడు భారీ ఎత్తున శాశ్వత నిర్మాణాలు చేయడం వెనుక అధికార పార్టీ నాయకులు అండదండలు ఉండి ఉండ వచ్చునని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నిర్మాణంలో ఉన్న షాపులలో పలుకుబడి కలిగిన వారికి ఒక షాపు నజరానా గా పాటదారుడు ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకుని పాటదారుడు శాశ్వత నిర్మాణాలు చేపట్టినట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వాదనలకు నిదర్శనంగా పాటదారుడు వస్తు ఫ్లోర్ శాశ్వత నిర్మాణమే కాకుండా రెండవ ఫ్లోర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా శాశ్వత నిర్మాణాలు చేయకుడదు అంటూ ప్రస్తుతం నిర్మాణం నిలుపుదల చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యుల ఎన్నిక కోసం నామినేషన్ చివరి రోజు అయిన మంగళవారం ఆరుగురు అభ్యర్థులు (కార్పొరేటర్లు) తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల నిర్వహణాధికారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఎం శ్యామలకు అభ్యర్థులు వాని నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో మెరకనపల్లి మాధురి (7వ డివిజన్), తాటిపర్తి కొండారెడ్డి (22వ డివిజన్), బంకా శకుంతలా దేవి (25వ డివిజన్), గుడివాడ నరేంద్ర రాఘవ (39వ డివిజన్), మరుపిళ్ళ రాజేష్ (51వ డివిజన్), మోదుగుల తిరుపతమ్మ (63వ డివిజన్) ఉన్నారు. నామినేషన్లు దాఖలు చేసిన వారికి వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకటసత్యనారాయణ ప్రపోజర్‌గా ఉన్నారు. వచ్చే నెల ఐదవ తేదీన పోలింగ్ అయినప్పటికీ...అధికార వైసిపి ముందస్తుగానే



ఆరుగురు సభ్యులను ఎంపిక చేసి, వారి చేతనే నామినేషన్ వేయించినందున, స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులుగా ప్రస్తుతం బరిలో ఉన్న వారే ఎన్నికయ్యే పరిస్థితి ఉంది. ఈ నామినేషన్ల కార్యక్రమంలో విఎంసి సెక్రటరీ వసంతలక్ష్మీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 11 కె.వి. హౌసింగ్ బోర్డు కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా ఈ నెల 28వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎం.ఐ.జి-2 బ్లాకులు, పోలీస్ స్టేషన్ రోడ్డు, వి.ఎం.సి. కళ్యాణ మంటపం ఏరియా, హెచ్.ఐ.జి. బ్లాకులు, రిలయన్స్ ఫ్రెష్ , హెచ్ఆర్‌టి సాయి నిర్మాణ పరిసర ప్రాంతాలు., కోళ్లఫారం రోడ్, మానవ మందిర్ రోడ్, అమత అపార్ట్‌మెంట్ రోడ్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలో చేపట్టిన రామన్నపేట రోడ్డు , చందర్లపాడు రోడ్డు విస్తరణ - నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ పట్టణంలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులు పూర్తవ్వగానే నందిగామకు సరికొత్త రూపు వస్తుందని తెలిపారు. నందిగామను నవ నందిగామగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా. ఎస్. జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఎస్‌సిలపై దాడులు : బేగ్



ప్రజాశక్తి-వన్‌టౌన్: సీఎం జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎస్సీలపై దాడులు దారుణంగా జరుగుతున్నాయని టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ విమర్శించారు. మంగళవారం టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడుగు వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని చిట్టినగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆటోల పైన పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం మంగళగిరిలోని మాలల ఆత్మీయ సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, మాలపై జరిపిన ధమనకాండ, దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు పెట్టి, ఇబ్బందులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసిన, ఈ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అందరూ సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నీలం వెంకట నారాయణ, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సొరిపల్లి రాధాకృష్ణ, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి మైలపల్లి రాజు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సరిపల్లి అశోక్ కుమార్, తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కొట్టేటి సరిత, నియోజక వర్గ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు గేత్తం ఆనంద్, ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాత్రపు కోటి రామమూర్తి, ఎస్సి సెల్ కార్య నిర్వహణ కార్యదర్శులు అరవ పెరుమాళ్, మధుర లక్ష్మణ్, చింతా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మకు ఆషాడ సారెను దేవస్థానంనకు చెందిన అన్నదాన విభాగం ట్రస్ట్ సిబ్బంది శ్రీ అమ్మవారికి పవిత్ర సారెను మంగళవారం సమర్పించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన విభాగం సిబ్బంది వారి బందం, ఎస్. సరిత, విజయవాడ వారి బందం 100 మంది, ఈ డి వి జ్యోష్న, గుంటూరు వారి బందం 60 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన ఇతర బందాల వారు కలిపి మొత్తం 400 మంది పైగా భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేయగా వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మహామండపం ఆరవ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద పూజలు నిర్వహింపజేసి, అందరికీ ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వహణాధికారి వార్లు పి.చంద్రశేఖర్, పర్యవేక్షకులు డి.వి.వి. సత్యనారాయణ మరియు అన్నదాన విభాగం సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్ మంగళవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.



